# ఎస్ఐఆర్‌పై ప్రజలకు అవగాహన.. దేవరకద్రలో ప్రత్యేక సదస్సు

**-ఓటర్ల జాబితా సవరణపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించేందుకు ఏర్పాట్లు**

**దేవరకద్ర, ఆగస్టు 27: మహా ప్రభ**
దేవరకద్ర ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం (SIR -- Special Intensive Revision) పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు దేవరకద్ర మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఉదయం 10:30 గంటలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ూ×= కార్యక్రమం ద్వారా ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన విధానం, ఓటరు వివరాల పరిశీలన, సవరణలు అవసరమైన సందర్భాల్లో చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై ప్రజలకు అధికారులు అవగాహన కల్పించనున్నారు. ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేసి, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై పూర్తి స్పష్టత కల్పించడమే సదస్సు ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సదస్సును సద్వినియోగం చేసుకోవాలి దేవరకద్ర పుర ప్రజలందరూ ఈ ప్రత్యేక అవగాహన సదస్సుకు పెద్ద సంఖ్యలో హాజరై ూ×= కార్యక్రమంపై పూర్తి అవగాహన పొందాలని మున్సిపల్ కమిషనర్ కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమైనదని, ప్రతి ఓటరు తన వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో తెలుసుకోవడం అవసరమని తెలిపారు. ూ×=కు సంబంధించి మరింత సమాచారం, సందేహాల నివృత్తి కోసం సంబంధిత అధికారులను సంప్రదించవచ్చని సూచించారు.

# ప్రత్యేక వనమహోత్సవం పచ్చదనం పరవశం

**-దేవరకద్ర మున్సిపాలిటీలో ఘనంగా మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు**




**దేవరకద్ర: ఆగస్టు 25 మహాప్రభ**
దేవరకద్ర తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "ప్రత్యేక వనమహోత్సవం" కార్యక్రమంలో భాగంగా దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో పచ్చదనాన్ని పెంపొందించే దిశగా విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు మొక్కలు నాటి వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కౌన్సిలర్లు, మున్సిపల్ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా, వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.పచ్చని చెట్లు ప్రకృతికి ఆభరణాలే కాకుండా.. ప్రజల ఆరోగ్యానికి జీవనాధారం అని, దేవరకద్ర మున్సిపాలిటీని మరింత పచ్చదనంతో నింపేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మణ్ మృతి తీరని లోటు

**-కల్మషం లేని మనసు అందరికీ అండగా నిలిచే గుణం**
**-మిత్రులు యువతలో విషాదం**



**దేవరకొండ ఆగస్టు25 ( మహా ప్రభ)**
అనారోగ్యంతో 29 ఏళ్ల గంగపురం లక్ష్మణ్ మంగళవారం మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. చిన్న వయసులోనే లక్ష్మణ్ మృతి చెందడం కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. దేవరకొండ ప్రాంత యువకులతో ఎంతో సోదరభావంతో మెలిగే లక్ష్మణ్, ప్రతి ఇంటిలోని కుటుంబ సభ్యులతోనూ ఆప్యాయంగా కలిసిమెలిసి ఉండేవాడు. ఎలాంటి కల్మషం లేని మనసుతో ప్రతి ఒక్కరినీ సొంత కుటుంబ సభ్యుల్లా భావించేవాడు. ఎవరికైనా ఏ సమస్య వచ్చినా, ఆపదలో ఉన్నా 'నేనున్నా' అంటూ ముందుకు వచ్చి తన వంతు సహాయ సహకారాలు అందించే మంచి మనసున్న వ్యక్తి లక్ష్మణ్. మిత్రులతోనే కాకుండా పరిచయం ఉన్న ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా మెలుగుతూ, కష్టసుఖాల్లో అండగా నిలిచే లక్ష్మణ్ అందరి అభిమానాన్ని సంపాదించుకున్నాడు. అలాంటి మంచి మనసున్న వ్యక్తిని చిన్న వయసులోనే కోల్పోవడం అత్యంత బాధాకరమని మిత్రులు, యువకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్ష్మణ్ మృతి ఆయన కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా బంధువులు, మిత్రులు, దేవరకొండ యువతకు తీరని లోటుగా మిగిలిపోతుంది. ఆయనతో ఉన్న అనుబంధం, చేసిన సహాయాలు, ఆయనతో గడిపిన మధుర జ్ఞాపకాలు ఎప్పటికీ తమ మనసుల్లో నిలిచిపోతాయని మిత్రులు కన్నీటి పర్యంతమవుతున్నారు. లక్ష్మణ్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థిస్తున్నారు.

# కేబుల్ ఛానళ్ల సమస్యలు పరిష్కరించండి

**-ఐపీ టీవీలకు అక్రెడిటేషన్లు ఇవ్వాలి**
**-మీడియా అకాడమీ ఛైర్మెన్ కు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి**



**హైదరాబాద్, ఆగస్టు 24,(మహాప్రభ)**
రాష్ట్రవ్యాప్తంగా కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్ళు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య నాయకత్వంలో పలువురు కేబుల్ ఛానళ్ళ నిర్వహకులు, ఫెడరేషన్ నాయకులు సోమవారం తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మెన్ కె. శ్రీనివాస్ రెడ్డిని కలిసి కేబుల్ ఛానళ్ళ అక్రెడిటేషన్ కార్డుల సమస్య పై చర్చించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, ఎన్నో ఏళ్ళుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతితో కేబుల్ నెట్వర్క్ ద్వారా నడుస్తున్న కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని, దీనివల్ల ఆయా ఛానళ్ళలో పని చేస్తున్న జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఎంతోమంది సీనియర్ జర్నలిస్టులు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి కొన్నేళ్ళుగా నడుపుతున్న కేబుల్ న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డుల విషయంలో అన్యాయం చేయడం తగదని, ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆర్థిక సహాయం లేకపోయినప్పటికీ జర్నలిజం పట్ల వారికున్న మక్కువతో కష్ట నష్టాలకోర్చి నడుపుతున్న కేబుల్ ఛానళ్ళకు ప్రభుత్వం ఇచ్చే ఏకైక అక్రెడిటేషన్లు కూడా సరిగా ఇవ్వకపోవడం వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్రంలో చాలా కేబుల్ నెట్వర్క్ సంస్థలు కొత్త టెక్నాలజీతో ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐపీ) నెట్వర్క్ ద్వారా న్యూస్ ఛానళ్ళను నడుస్తున్నాయని, సీనియారిటీ ఉన్న ప్రతి కేబుల్ ఛానల్ తో పాటు అన్ని అర్హతలున్న కొత్త ఛానళ్ళకు, ఐపీ ఆధారిత న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని మామిడి సోమయ్య కోరారు.కేబుల్ ఛానళ్ళ సంఖ్య, జర్నలిస్టుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో కేబుల్ చానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు తగ్గించకుండా,కనీసం గతంలో ఇచ్చిన మాదిరిగా, జిల్లాకు 4, రాష్ట్ర స్థాయిలో 12 కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి అన్నారు. ఇప్పటికే అన్ని అర్హతలతో అక్రెడిటేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న కేబుల్ ఛానళ్ళకు వెంటనే కార్డులు ఇవ్వాలని, ఐపీ నెట్వర్క్ లో నడుస్తున్న న్యూస్ ఛానళ్ళను కూడా గుర్తించి అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. అనంతరం వారు ఛైర్మన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, కో-కన్వీనర్ ఎస్. రవికుమార్, జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు గిరిబాబు, వెంకట్, కుమారస్వామి, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# KCR కాలనీలో నెల రోజులుగా డ్రైనేజీ నరకం

**- పట్టించుకోని మున్సిపాలిటీ**
**-దుర్గంధంలో పేద కుటుంబాలు అనారోగ్యం భయంతో కాలనీ వాసులు**



**రామాయంపేట ఆగస్టు 25 మహాప్రభ**
రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని KCR కాలనీలో గత నెల రోజులుగా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. డ్రైనేజీ పొంగిపొర్లుతూ రోడ్లపైకి మురుగునీరు వస్తోంది. దీంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా మున్సిపాలిటీ సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పేద కుటుంబాలు ఈ అపరిశుభ్రమైన వాతావరణంలోనే జీవించాల్సి వస్తోంది. ఇది కేవలం డ్రైనేజీ సమస్య మాత్రమే కాదు, ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన తీవ్రమైన సమస్య. మురుగునీటి వల్ల దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు. కావున మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి, KCR కాలనీ డ్రైనేజీ సమస్యను అత్యవసర ప్రాతిపదికన పరిష్కరించాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజలు అనారోగ్యానికి గురైన తర్వాత చర్యలు తీసుకోకుండా, ఇప్పుడే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# కన్కల్ లో ఘనంగా వన మహోత్సవం



**తాడ్వాయి ఆగస్ట్ 25(మహాప్రభ)**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కన్కల్ గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మైలారం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించి భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి విక్రాంత్ సింగ్, కారోబార్ వెల్మ వంశీ, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. గ్రామంలో పెద్దఎత్తున మొక్కలు నాటడంతో పచ్చదనం సంతరించుకుంది.

# పాఠశాల దుస్తుల కత్తిరింపు కేంద్రం ప్రారంభం

**నాణ్యమైన దుస్తులు అందించాలని ఎంఈఓ సూచన**




**గాంధారి: ఆగస్ట్ 25 (మహాప్రభ)**
మండల కేంద్రంలో పాఠశాల దుస్తుల కత్తిరింపు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీహరి మాట్లాడుతూ.. నాణ్యమైన కత్తిరింపు, కుట్టు పనులు చేసి, సంబంధిత పాఠశాలలకు మంచి దుస్తులను అందించాలని తెలిపారు. కుట్టు పనికి సంబంధించిన సలహాలు, సూచనలు కత్తిరింపు చేసే వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీహరి, ఏపీఎం ప్రసన్నకుమార్, మండల సమాఖ్య అధ్యక్షురాలు పుష్పారాణి, సీసీలు గొర్రె రాములు, రాజయ్య, శేఖర్, లెక్కల అధికారి సుధాకర్ పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి బీపీ మండల్ రామాయంపేటలో ఘనంగా బీపీ మండల్ 109వ జయంతి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



**రామాయంపేట ఆగస్టు 25 మహాప్రభ**
దేశంలో సామాజిక న్యాయం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి బీపీ మండల్ అని రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గజవాడ నాగరాజు అన్నారు. మంగళవారం రామాయంపేటలో యాదవ సంఘం ఆధ్వర్యంలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి, బీసీ మండల్ కమిషన్ చైర్మన్ బిందేశ్వరీ ప్రసాద్ మండల్ 109వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీ మండల్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గాజవాడ నాగరాజు,బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు మెట్టు గంగారం, దీ=ా నాయకులు మద్దెల రమేష్, యాదవ సంఘం ప్రతినిధులు బసన్నపల్లి రాజు యాదవ్, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వూడెం దేవరాజు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బసన్నపల్లి మల్లేశం మాట్లాడుతూ... దేశంలో వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగాలతో పాటు రాజకీయ రంగంలోనూ సమాన హక్కులు దక్కాలనే లక్ష్యంతో బీపీ మండల్ నిరంతరం పోరాడారు. బీసీ మండల్ కమిషన్ చైర్మన్‌గా ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి. 27% బీసీ రిజర్వేషన్ల ద్వారా ఆయన చేసిన కృషి కీలకం. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ుఖఔజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఐ+ శ్రీనివాసశర్మ, మున్సిపల్ కౌన్సిలర్లు పుట్టి సందీప్, దేవుని రంజిత్, గుగులోత్ రవి, కో-ఆప్షన్ సభ్యులు గౌస్, కాంగ్రెస్ నాయకులు దాకి స్వామి, చింతల స్వామి, ఎనిశెట్టి అశోక్ గుప్తా, బైరం కుమార్, యాదవ సంఘం నాయకులు అన్నమైన పోచయ్య యాదవ్, ఎర్రగొల్ల రమేష్ యాదవ్, దోరగొల్ల దుర్గయ్య యాదవ్, అన్నమైన మల్లయ్య యాదవ్, రాములు యాదవ్, శ్రీశైలం యాదవ్, బత్తుల రవి యాదవ్, దోనేటి గోపాల్ యాదవ్, బీసీ, యాదవ సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధారిలో వనమహోత్సవంలో మొక్కల నాటింపు

**-గౌడ సంఘం ఆధ్వర్యంలో మొక్కలు నాటిన వైనం**




**గాంధారి,ఆగస్ట్ 25 (మాహాప్రభ)**
గాంధారి మండల కేంద్రంలో క్రీడా మైదానంలో వనమహోత్సవంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రాజేశ్వర్, తహశీల్దార్ రేణుక చౌహాన్, అటవీ అధికారి, సర్పంచ్ రేణుక సంజీవ్, సహకార సంఘ అధ్యక్షుడు సాయికుమార్, ఉప సర్పంచ్ భాస్కర్ గౌడ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. పెట్ సంగెం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఇందులో గౌడ సంఘ సభ్యులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

